| రోమీయులకు వ్రాసిన పత్రిక 16వ అధ్యాయము | | Romans Chapter 16 |
|---|---|---|
| కెంక్రేయలో నున్న సంఘ పరిచారకురాలగు ఫీబే అను మన సహోదరిని, పరిశుద్ధులకు తగినట్టుగా ప్రభువునందు చేర్చుకొని, | 1 | I commend unto you Phebe our sister, which is a servant of the church which is at Cenchrea: |
| ఆమెకు మీ వలన కావలసినది ఏదైనా ఉన్న యెడల సహాయము చేయవలెనని ఆమెను గూర్చి మీకు సిఫారసు చేయుచున్నాను ఆమె అనేకులకును, నాకును సహాయురాలై యుండెను. | 2 | That ye receive her in the Lord, as becometh saints, and that ye assist her in whatsoever business she hath need of you: for she hath been a succourer of many, and of myself also. |
| క్రీస్తు యేసు నందు నా జతపని వారైన ప్రిస్కిల్లకును, అకులకును నా వందనములు చెప్పుడి. | 3 | Greet Priscilla and Aquila my helpers in Christ Jesus: |
| వారు నా ప్రాణము కొరకు వారి ప్రాణములను ఇచ్చుటకైనను తెగించిరి. మరియు, వారి ఇంట నున్న సంఘమునకును వందనములు చెప్పుడి నేను మాత్రము కాదు, అన్యజనులలోని సంఘముల వారందరు వీరికి కృతజ్ఞులైయున్నారు. | 4 | Who have for my life laid down their own necks: unto whom not only I give thanks, but also all the churches of the Gentiles. |
| ఆసియలోని క్రీస్తుకు ప్రథమఫలమైయున్న నా ప్రియుడగు ఎపైనెటుకు వందనములు. | 5 | Likewise greet the church that is in their house. Salute my well-beloved Epaenetus, who is the firstfruits of Achaia unto Christ. |
| మీ కొరకు బహుగా ప్రయాసపడిన మరియకు వందనములు. | 6 | Greet Marywho bestowed much labour on us |
| నాకు బంధువులును, నా తోడిఖైదీలునైన అంద్రొనీకుకును, యూనీయకును వందనములు, వీరు అపొస్తలులలో ప్రసిద్ధికెక్కిన వారై, నాకంటె ముందుగా క్రీస్తునందున్నవారు. | 7 | Salute Andronicus and Junia, my kinsmen, and my fellow-prisoners, who are of note among the apostles, who also were in Christ before me. |
| ప్రభువునందు నాకు ప్రియుడగు అంప్లీయతునకు వందనములు. | 8 | Greet Amplias my beloved in the Lord. |
| క్రీస్తునందు మన జత పనివాడగు ఊర్బానుకును, నా ప్రియుడగు స్తాకునకును వందనములు. | 9 | Salute Urbane, our helper in Christ, and Stachys my beloved. |
| క్రీస్తునందు యోగ్యుడైన అపెల్లెకువందనములు. అరిస్టొబూలు ఇంటివారికి వందనములు | 10 | Salute Apelles approved in Christ. Salute them which are of Aristobulus' household. |
| నా బంధువుడగు హెరోదియోనుకు వందనములు. నార్కిస్సు యింటివారిలో ప్రభువునందున్న వారికి వందనములు. | 11 | Salute Herodion my kinsman. Greet them that be of the household of Narcissus, which are in the Lord. |
| ప్రభువునందు ప్రయాసపడు త్రుపైనాకును త్రుఫోసాకును వందనములు. ప్రియురాలగు పెర్సిసునకు వందనములు, ఆమె ప్రభువునందు బహుగా ప్రయాసపడెను. | 12 | Salute Tryphena and Tryphosa, who labour in the Lord. Salute the beloved Persis, which laboured much in the Lord. |
| ప్రభువునందు ఏర్పరచబడిన రూపునకు వందనములు అతని తల్లికి వందనములు, ఆమె నాకును తల్లి. అసుంక్రితుకును, | 13 | Salute Rufus chosen in the Lord, and his mother and mine. |
| ప్లెగోనుకును, హెర్మేకును పత్రొబకును, హెర్మాకును వారితో కూడానున్న సహోదరులకును వందనములు. | 14 | Salute Asyncritus, Phlegon, Hermas, Patrobas, Hermes, and the brethren which are with them. |
| పిలొలొగునకును, యూలియాకును, నేరియకును, అతని సహోదరికిని, ఒలుంపాకును వారితో కూడనున్న పరిశుద్ధు లందరికిని వందనములు. | 15 | Salute Philologus, and Julia, Nereus, and his sister, and Olympas, and all the saints which are with them. |
| పవిత్రమైన ముద్దు పెట్టుకొని యొకని కొకడు వందనములు | 16 | Salute one another with an holy kiss. The |

| | | |
|---|---|---|
| చేయుడి. క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి. | | churches of Christ salute you. |
| సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేకముగా భేదములను, ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టి యుండుడని మిమ్మును బతిమాలు కొనుచున్నాను. వారిలో నుండితొలగిపోవుడి. | 17 | Now I beseech you, brethren, mark **them** which cause divisions and offences contrary to the doctrine which ye have learned; and **avoid** them. **Deut 13:3, Jer 23:16, Matt 7:15, Eph 5:6, Col 2:8, 2nd Pet 2:1, 1st John 4:1 Matt 18:17, 1st Cor 5:9, 2nd John 10** |
| అట్టివారు మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపునకే దాసులు, వారి యింపైన మాటలవలనను ఇచ్చకములవలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు. | 18 | For they that are such serve not our Lord Jesus Christ, but their own belly; and by good words and fair speeches deceive the hearts of the simple. |
| మీ విధేయత అందరికిని ప్రచురమైనది గనుక, మిమ్మును గూర్చి సంతోషించు చున్నాను. మీరు మేలు విషయమై జ్ఞానులును, కీడు విషయమై నిష్కపటులునై యుండవలెనని కోరుచున్నాను. | 19 | For your obedience is come abroad unto all men. I am glad therefore on your behalf: but yet I would have you **wise** unto that which is good, and simple concerning evil. **Matt 10:16, 1st Cor 14:20, Eph 5:15** |
| సమాధానకర్తయగు దేవుడు సాతానును మీ కాళ్ళ క్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును. మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడైయుండును గాక. | 20 | And the God of peace shall **bruise** Satan under your feet shortly. The grace of our Lord Jesus Christ be with you. Amen. **Gen 3:15, Heb 2:14, 1st John 3:8** |
| నా జతపనివాడగు తిమోతి నా బంధువులగు లూకియ యాసోను సోసిపత్రు అనువారును మీకు వందనములు చెప్పుచున్నారు. | 21 | Timotheus my workfellow, and Lucius, and Jason, and Sosipater, my kinsmen, salute you. |
| ఈ పత్రిక వ్రాసిన తెర్తియు అను నేను ప్రభువునందు మీకు వందనములు చేయు చున్నాను. | 22 | I Tertius, who wrote this epistle, salute you in the Lord. |
| నాకును యావత్సంఘము నకును అతిధ్య మిచ్చు గాయియు మీకు వందనములు చెప్పుచున్నాడు. ఈ పట్టణపు ఖజానా దారుడగు ఎరస్తును, సహోదరుడగు క్వర్తును మీకు వందనములు చెప్పుచున్నారు. | 23 | **Gaius** mine host, and of the whole church, saluteth you. Erastus the chamberlain of the city saluteth you, and Quartus a brother. **1st Cor 1:14** |
| మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడై యుండును గాక. | 24 | The grace of our Lord Jesus Christ be with you all. Amen. |
| సమస్తమైన అన్యజనులు విశ్వాసమునకు విధేయులగునట్లు, అనాదినుండి రహస్యముగా ఉంచబడి ఇప్పుడు ప్రత్యక్ష పరచబడిన మర్మము, నిత్యదేవుని ఆజ్ఞప్రకారము ప్రవక్తల లేఖనముల ద్వారా వారికి తెలుపబడియున్నది. | 25 | Now to him that is of power to stablish you according to my gospel, and the preaching of Jesus Christ, according to the revelation of the mystery, which was kept **secret** since the **world began**, **Matt 13:35, Ephesians 3:9 1st Cor 2:7, 2nd Tim 1:9** |
| ఈ మర్మమునకనుసరించి యున్న నా సువార్తప్రకారముగాను, యేసుక్రీస్తును గూర్చిన ప్రకటన ప్రకారముగాను, మిమ్మును స్థిరపరచుటకు శక్తిమంతుడును, | 26 | But now is made manifest, and by the scriptures of the prophets, according to the commandment of the everlasting God, made known to all nations for the obedience of faith: |
| అద్వితీయ జ్ఞానవంతుడైన దేవునికి యేసుక్రీస్తు ద్వారా నిరంతరము మహిమ కలుగును గాక. ఆమేన్. | 27 | To God only wise, be glory through Jesus Christ for ever. Amen. |